# దేశపు చిన్నారి చిత్రకారులు మన ఇంధన ఆదా మార్గాన్ని రంగులతో నింపడం




### ఇంధన పొదుపు - 2011 పైన స్కూలు, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి

## చిత్రలేఖన పోటీలో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నారు

భారత ప్రభుత్వపు విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ, ఊహా ప్రపంచపు చిత్రలేఖనాన్ని వేసేందుకు మరియు స్వచ్ఛమైన, పచ్చని మరియు ఇంధన పటిష్టత భవిష్యత్తు యొక్క ఇంద్రజాలాన్ని అన్వేషించమని పిల్లలను ఆహ్వానిస్తున్నది. ఇది వారికి అనువంశికంగా లభించే భవిష్యత్తు. ఈ ప్రక్రియలో పిల్లలు కొన్ని మంచి విషయాలు నేర్చుకొనడమే కాకుండా, మనకి కొన్ని క్రొత్త విషయాలు నేర్పుతారు కూడా.

## స్కూలు స్థాయి చిత్రలేఖన పోటీకి శీర్షిక అంశాలు

విద్యుత్ కోతలు లేకుండా చేసేందుకు విద్యుచ్ఛక్తిని ఆదా చేయండి

ఇంధనాన్ని జాగ్రత్తగా వాడండి

మీరు ఎంత తక్కువ మండిస్తే, అంత ఎక్కువ గడిస్తారు

## బహుమతులు

| స్థాయి | ప్రథమ | ద్వితీయ | తృతీయ | కన్సొలేషన్ |
|---|---|---|---|---|
| రాష్ట్రం/కే.పా. స్థాయి | రూ. 10,000/- | రూ. 8,000/- | రూ. 5,000/- | 10 బహుమతులు ఒక్కొక్కటి రూ. 1,000/- |
| జాతీయ స్థాయి | రూ. 1,00,000/- | 4 బహుమతులు ఒక్కొక్కటి రూ. 50,000/- | 8 బహుమతులు ఒక్కొక్కటి రూ. 25,000/- | 10 బహుమతులు ఒక్కొక్కటి రూ. 10,000/-<br>10 BEE బహుమతులు - ఒక్కొక్కటి రూ. 10,000/- |

### స్కూలు స్థాయి చిత్రలేఖన పోటీ

- **4**వ, **5**వ మరియు **6**వ తరగతి విద్యార్థులకుగాను 2 గంటల సేపు ఉండే చిత్రలేఖన పోటీని నిర్వహించవలసినదిగా స్కూలు ప్రిన్సిపాళ్ళను కోరటం జరుగుతున్నది. విద్యార్థులు ఏ సైజు కాగితాన్ని అయినా సరే వాడవచ్చును, కాని A4 సైజు అయితే మంచిది మరియు పెన్సిళ్ళు, కలర్ పెన్సిళ్ళు, క్రయాన్స్ మరియు వాటర్ కలర్స్ వంటి చిత్రలేఖన సామగ్రిని వాడవచ్చును. పిల్లలు తమ చిత్రలేఖనం కోసం పైన ఇచ్చిన అంశాలలో దేనినైనా సరే ఎంపిక చేసుకొనవచ్చును.
- స్కూలు ప్రిన్సిపల్స్ 2 అత్యుత్తమ పెయింటింగ్‌లను ఎంపిక చేస్తారు. స్కూలు స్థాయిలో పోటీలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్యను తెలిజేస్తు వాటిని రాష్ట్ర/యు.టి. నోడల్ ఆఫీసరుకి పంపించాలి. ఈ అధికారి చిరునామా పైన ఇవ్వబడింది. వీటిని విధిగా **4 అక్టోబరు, 2011** లోపున ఆయనకు అందేటట్టు పంపించవలెను.
- పెయింటింగ్ వెనుక వైపు ఈ సమాచారం వ్రాసి ఉండాలి: విద్యార్థి పేరు • తండ్రి/తల్లి పేరు • తల్లిదండ్రుల టెలి/మొబైల్ సం. • తరగతి • రోల్ సం. • విద్యార్థి ఈ-మెయిల్ ఐడి (ఉన్నట్లయితే) • పాఠశాల పేరు మరియు పోస్టలు చిరునామా • పాఠశాల పట్టణ లేదా గ్రామీణ ప్రాంతంలో ఉన్నది • పాఠశాల టెలి/మొబైల్ సం. • రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం, పాఠశాల ప్రిన్సిపల్ సంతకం
- పాల్గొనే వారందరికి పాల్గొన్నట్టు సర్టిఫికేటు ఇవ్వబడుతుంది.
- **State Nodal Officer's address for Andhra Pradesh**

  Shri R. Sri Rama Rao, Sr Manager (Law),
  NTPC-SRHQ,
  5th Floor, MCH Commercial Complex, R. P. Road,
  Secunderabad-500003 (Andhra Pradesh)
  Tel: (O) 040-27804565, (M) 09440918577, Fax: 040-27716289,
  Email: rsrao@ntpc.co.in, srirama562001@yahoo.co.in

ఇతర రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల నోడల్ ఆఫీసర్‌ల చిరునామా కోసం మరియు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికైన విద్యార్థుల పేర్లకోసం దయచేసి **www.bee-india.nic.in** మరియు **www.energymanagertraining.com** పైన చూడండి

### రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీ

- నిపుణుల/న్యాయ నిర్ణేతల సంఘం ద్వారా 50 వరకు ఉత్తమ చిత్రలేఖనాలను ఎంపిక చేయడం జరుగుతుంది. ఎంపిక అయిన విద్యార్థులను/విద్యార్థినులను రెండు గంటల ఆన్-ది-స్పాట్ పెయింటింగ్ పోటీకిగాను రాష్ట్రం/యుటిలోని నిర్ధారిత ప్రదేశానికి పిలిపిస్తారు. ఈ పోటీ **14** నవంబరు **2011**న జరుగుతుంది.
- పాల్గొనే ప్రతి విద్యార్థికి రూ. 1000/- నగదు మరియు ఒక పార్టిసిపేషన్ సర్టిఫికేటు ఇవ్వబడతాయి. పాల్గొనే విద్యార్థికి మరియు ఇద్దరు గార్డియన్‌లకు పోటీ రోజున వచ్చి, వెళ్ళేందుకు స్లీపర్ క్లాస్ / AC చెయిర్ కార్ / 3వ AC తరగతి రైలు ఛార్జీలు, లేదా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ఛార్జీలు భర్తీ చేయబడతాయి.
- అదే రోజున బహుమతి ప్రదానం జరుగుతుంది.

### జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీ

- ప్రతి రాష్ట్రం/యుటికి చెందిన 1వ, 2వ మరియు 3వ బహుమతి విజేతలను, **12** డిసెంబరు **2011**న ఢిల్లీలో జరిగే "జాతీయ స్థాయి పోటీ"లో పాల్గొనేందుకు ఆహ్వానిస్తారు.
- పాల్గొనే ప్రతి విద్యార్థికి మరియు ఇద్దరు గార్డియన్‌లకు బోర్డింగ్ మరియు లాడ్జింగ్, వచ్చి, వెళ్ళేందుకు అతి దగ్గర మార్గంలో స్లీపర్ క్లాస్ / AC చెయిర్ కార్ / 3వ AC తరగతి రైలు ఛార్జీలు, లేదా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ఛార్జీలు భర్తీ చేయబడతాయి. ఇది కాకుండా పాల్గొనే ప్రతి విద్యార్థికి చిల్లర ఖర్చులకు గాను రూ. 1000/- మొత్తం మరియు పార్టిసిపేషన్ సర్టిఫికేట్ ఇవ్వబడతాయి.
- జాతీయ స్థాయి విజేతలకు **14** డిసెంబరు **2011**న జరిగే "జాతీయ ఇంధన పొదుపు దినోత్సవ కార్యక్రమం"లో ముఖ్య అతిథి ద్వారా నగదు బహుమతులు అందించబడతాయి.

గమనిక:

- గత రెండు సంవత్సరాలలో (2009 మరియు 2010) రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతం స్థాయిలో 1వ, 2వ మరియు 3వ బహుమతి విజేతలు ఈ ఏడాది పోటీలో పాల్గొనడానికి అర్హులు కారు. అయితే రాష్ట్ర స్థాయిలోని కన్సొలేషన్ బహుమతి విజేతలు పోటీలో పాల్గొనేందుకు అర్హులు, కాని వారు 1వ/ 2వ/ 3వ స్థానాన్ని సంపాదిస్తేనే వారిని బహుమతులకు పరిగణించడం జరుగుతుంది.
- అన్ని స్థాయిలలోని పోటీలో కూడా చిత్రలేఖనాలలో కాలాజి/ప్యాచ్‌వర్క్ ఉపయోగించడాన్ని అనుమతించరు.
- 4వ, 5వ మరియు 6వ తరగతి (వర్తించే విధంగా)లో 100% పాల్గొనడాన్ని నమోదు చేసిన స్కూళ్ళ పేర్లను BEE తయారు చేసే చిత్రలేఖన పోటీ చిన్న పుస్తకంలో ప్రచురిస్తారు.
- స్కూలు స్థాయిలో ఎంపిక చేసిన రెండు చిత్రలేఖనాలు, రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం స్థాయి మరియు జాతీయ స్థాయిలో స్కెచ్ పెయింటింగ్‌లు BEE వారి ఏకైక సొంత ఆస్థి అవుతాయి. వాటిని తాను ఉచితం అనుకొనే ఏ ప్రయోజనానికైనా సరే ఉపయోగించే హక్కు దానికి ఉంటుంది.
- అత్యధికంగా సూళ్ళు/విద్యార్థులు పాల్గొనడం జరిగేటట్టు మరియు గత ఏడాది కంటే పెర్సెంటేజి మెరుగుదల ఉండేటట్టు చూసిన రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత విద్యాశాఖ మరియు నోడల్ ఆఫీసర్లకు క్రింది కేటగిరీలలో నాలుగు అవార్డులు కూడా ఇవ్వబడతాయి.
  - i. **ఉత్తమ రాష్ట్ర విద్యాశాఖ మరియు నోడల్ ఆఫీసర్** (ఈశాన్య రాష్ట్రాలు కాకుండా)
  - ii. **ఉత్తమ రాష్ట్ర విద్యాశాఖ మరియు నోడల్ ఆఫీసర్** (ఈశాన్య రాష్ట్రాలు)
  - iii. **ఉత్తమ కేంద్రపాలిత ప్రాంత విద్యాశాఖ మరియు నోడల్ ఆఫీసర్**
  - iv. **ఉత్తమ రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత విద్యాశాఖ మరియు నోడల్ ఆఫీసర్**

    గత సంవత్సరం కంటే పాల్గొనే విద్యార్థుల సంఖ్యలో అత్యధిక శాతం పెరుగుదలను నమోదు చేసినవారు
- అన్ని స్థాయిలలోని చిత్రలేఖన పోటీలో జ్యూరీ/నిపుణుల సంఘం యొక్క నిర్ణయం అంతిమ నిర్ణయంగా ఉంటుంది.

**దయచేసి అధిక వివరాల కోసం BEE వెబ్‌సైట్ పైన చూడండి**

డైరెక్టర్ (ఎనర్జీ కన్సర్వేషన్)
**విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ**
భారత ప్రభుత్వం
రూమ్ నం. 408, శ్రమశక్తి భవన్,
రఫి మార్గ్, న్యూ ఢిల్లీ-110 001,
టెలి.: 011-23716020

ENERGY IS LIFE
BEE
CONSERVE IT

డైరెక్టర్ జనరల్
**బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషెన్సీ (BEE)**
(విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం)
4వ అంతస్థు, సేవా భవన్, ఆర్.కె. పురం న్యూ ఢిల్లీ - 110 066
టెలి.: 011-26179699 (5-లేన్స్), ఫ్యాక్స్ నం. 011-26178328/52

సొంత మరియు దేశ ప్రయోజనాల కోసం ఇంధనం ఆదా చేయండి